

పొరపాటు ఎక్కడుంది?

బెహారా
వెంకట సుబ్బారావు

మండు వేసవి. టైము ఒంటిగంట కావస్తోంది. మంచంమీద దొర్లుతున్నారు రామనాథంగారు. సీలింగ్‌ఫాన్ వైపు చూసి మరోసారి తిట్టుకొన్నారు విద్యుచ్ఛక్తివారిని. ఆయన అర్ధాంగి పార్వతమ్మ వంటగదికి ఆనుకొనివున్న వరండాలో మంచం వాల్చుకొని మేనివాల్చారుగాలికోసం. పెద్దబ్బాయి కాలేజీకి పట్నం వెళ్ళాడు. నిశ్శబ్దంగావుంది ఇల్లు. ఆపల్లె పట్నానికి ఆరుమైళ్ళ దూరంలో వుంది. ఆ గ్రామంలోని భూకామందులలో ఒకరు రామనాథంగారు.

"అమ్మా!" అన్న ఆర్తనాదం రామనాథంగారి చెవిలో పడింది. "ఆగొంతు తన అమ్మాయి సుజాతదే? అయినా అమ్మాయి ఇప్పుడింత ఎండలో ఏందుకొస్తుంది? ఏవరో అయివుంటారు!" అనుకొని ప్రక్కకు వత్తిగిల్లారు రామనాథంగారు.

వీధి తలుపులు తీసిన చప్పుడయింది.

"అమ్మా! ఆయన పోయారమ్మా!" బావురుమంది ఆమె. ఆమె సుజాతే! సందేహం లేదు! దిగ్గున మంచం దిగారు రామనాథంగారు గదిలోంచి బయటకు నడిచారు.

వీధివరండాలో తల్లీకూతుళ్ళిద్దరూ కుప్పలా కూలిపోయారు. ఆడపిల్లను చంకలోంచి వదిలింది సుజాత. తాను తల్లిఒడిలో వాలి భోరున ఏడుస్తోంది.

"ఏమయిందమ్మా?" కూతుర్ని కావలించుకొని అడిగింది పార్వతమ్మ. ఆమె కడుపు చెరువయిపోయింది.

"వారు పోయారమ్మా!" ఏడుస్తూనే అంది సుజాత. ఆ అమంగళపు మాటలు విన్న రామనాథంగారు చెవులు మూసుకున్నారు.

"పోవడమేమిటే? ఎక్కడికివెళ్ళాడు?" కంగారుగా అడిగింది పార్వతమ్మ.

"మమ్మల్ని వదిలి ఎక్కడికోవెళ్ళిపోయారమ్మా!" అంటూ గుండెలు బాదుకొంది సుజాత.

"సరిగా చెప్పమ్మా! ఏమయింది?" గద్గదస్వరంతో భయంగా అడిగారు రామనాథంగారు ఆయనకు కాళ్ళు వణకనారంభించాయ్.

"మీ అల్లుడు గారు మమ్మల్ని ఒదిలి ఎక్కడికో పారిపోయారమ్మా!"

ఆ మాట తప్పించి మరో మాట చెప్పకుండా ఏడుస్తున్న కూతుర్ని చూసి, అంత దుఃఖంలోనూ ఏకాకు పన్నారు రామనాథంగారు. పెద్ద మనవడు దిగాలుగా తనవైపు చూస్తూంటే గుండె నీరయింది ఆయనకి.

"నాకు తెల్సమ్మా! ఎప్పుడో ఒకప్పుడు వాళ్ళు నీ కాపరంలో నీళ్ళు పోస్తారని! వాళ్ళు మనుషులు కారే తల్లీ! ఎంతవస్తు వచ్చిందే" రాగాలు ప్రారంభించింది పార్వతమ్మ.

"వారిక రారమ్మా! మమ్మల్ని వదిలి వెళ్ళిపోయారు! పిల్లల్నెలా పెంచుకుంటానమ్మా!" బావురుమంది సుజాత

"తెలిసుండే ఈ సమ్మంధం చేసి నీ గొంతు కోసావే తల్లీ! కాంతం పిన్ని అనాడే చెప్పింది! ఇంత రాకసుడని తెల్సోలేక పోయానే!"

తల్లీకూతుళ్ళ రాగాలు విన్న రామనాథంగారు సహనాన్ని కోల్పోయారు.

"అబ్బబ్బ! ఏమిటా ఏడుపులు." విసుక్కొన్నారు.

"ఏడుపు కాకపోతే యింకేమిటండీ! పాతికేళ్ళు నిండలేదు నా పిల్లకి! ఇద్దరు పిల్లలు. ఎలా సాకుతుందో! నా బాధ మీకేం అర్థం అవుతుంది! ఈ సమ్మంధం వద్దండీ అంటే విన్నారు కాదు!"

పార్వతమ్మ రాగాలు వదలేదు.

ఎదురుగా కొంచెం దూరంలో వున్న కుర్చీలో కూలబడ్డారు రామనాథంగారు.

తల్లీకూతుళ్ళిద్దరూ రాగాలు మానేశారు.

పొరపాటు ఎక్కడుంది?

"సుజాత ! ఇలారా తల్లీ !" నెమ్మదిగా పిలిచారు.

అమ్మాయి దగ్గరగా వచ్చాక ఆమె మొహంలోకి చూసారు కళ్ళు వాచిపోయి ఎర్రగా వున్నాయ్ కన్నీరు ఏకధారగా ప్రవహిస్తోంది

"ఇలా దగ్గరగా రామ్మా!" అన్నారు

ఆమె యింకా దగ్గరగా వచ్చాక అడి గారు "చూడమ్మా! రఘు అంత పిరికి వాడు కాదు. బాధ్యత తెలీనివాడు అంతకన్నా కాదు! అతనే తిరిగి వస్తాడు!" ఓదార్చ బోయారు

"ఇక రారు నాన్నగారూ! మా యింటి ఆయన ఆఫీసుకెళ్ళి కనుక్కున్నారు! వాళ్ళకి తెలియదన్నారు ! శలవు కూడా పెట్ట లేదుట !"

"ఎప్పుడు వెళ్ళాడమ్మా?"

"ఈ వాళ్టికి నాలుగు రోజులైంది! రాజమండ్రి బావగారింటికీ అమలాపురం అక్కగారింటికీ కూడా వెళ లేదుట !"

ఎలా చెప్పి ఆమెను సముదాయించాలో అర్థం కాలేదాయనకు.

"ఏమైనా గొడవలు పడ్డారా తల్లీ ?" అనునయంగా అడిగారు

భర్త ప్రశ్నకు చిరాల్ని లేచింది పార్వతమ్మ.

"వారింట్లో రోజూ గొడవలేనండి! అది ఎంత రంపపు కోత అనుభవిస్తోందో మీకేం తెలుసు? చెప్పబోతే చెప్పనిచ్చేవారా ఏమై నానా! అది అత్తగారింట్లో ఎలా ఉంటోందో ఎప్పుడైనా తెల్సుకొన్నారా? ఇలా జరుగుతుందని నాకెప్పుడో తెల్సు. వాళ్ళు మనుషులు కాదు రాక్షసులు! చూస్తూనే పిలని గోతులోకి తోసాం !"

పార్వతమ్మ మాటలు రామనాథంగారికి కోపాన్ని తెప్పించాయ్. కోప తాపాలకది సమయం గాదని తనను సంబాళించు కొన్నారు.

"ఏమ్మా? ఏమైనా గొడవలు పడ్డారా?" మరలా అడిగారు కూతుర్ని ఆమె చెప్పడం మొదలు పెట్టింది

* * *

ఆనాడు సుజాత భర్త పుట్టినరోజు. ఆ వుదయం తొమ్మిదిన్నరకి భర్తకి అత్తగారు భోజనం వడిస్తూ వుంటే "మీ అబ్బాయి మధ్యాహ్నం హల్వా చేయమంటు న్నారు!" అంది సుజాత భర్తకి నెయ్యి వడ్డిస్తూ

"వాడు నీకు యిప్పుడయితే మొగుడ య్యాడుగానీ, కొడుక్కి ఏమిటిష్టమో తల్లికి తెలియదంటే వెర్రిదానా? వాడికి తీపిపదార్థాలంటేయిష్టం ! పుట్టిన రోజు నాడు హల్వాగానీ, మైసూర్‌పాక్‌గానీ చేయించుకుంటాడు!" అందితల్లి కొడుకుని ఆప్యాయంగా చూస్తూ.

"ఏమో! ఆయన నాతోఅన్నారు. మీతో చెప్ప! మీ అబ్బాయికి ఏమిటిష్టమో మీకు తెలీదని కాదు ! దీనికింత వ్యాఖ్యా నం చేస్తారనుకోలేదు !"

చిరుకోపంచూపింది సుజాత

"అవ్వ! నేనేం వ్యాఖ్యానం చేసానే ?" అచ్చెరువు పోయింది అత్తగారు

అంతటితో వారివాగ్వాటిని ఆపు జేయిం చాలనుకొన్నాడు రఘు. మాటలు మార్చాడు

"అమ్మా ! జీడిపప్పు తెచ్చి అల్మైరాలో పెట్టు !" అన్నాడు.

"హల్వాచేయించమని నాతో ఎందుకు చెప్పాలండి ? మీ అమ్మగారితో చెప్పలేక పోయారా ?" విరుచుకు పడింది భర్తమీద సుజాత

"ఎవరితో చెబితేనేం ? చేసేది అమ్మ! నీకేమైనా చేతనవును కనుకనా ?" చిన్నగా విసుక్కొన్నాడు రఘు. గబగబా భోజనం ముగించి, ఆఫీసుకు వెళ్ళాడు.

సాయంత్రం నాల్గుగంటలయింది భర్త రాకకై ఎదురుచూస్తూ వీధి గుమ్మంలో నిలబడింది సుజాత తన పుట్టిన రోజున గానీ, ఆయన పుట్టినరోజునగానీ పిల్లలతో సినిమాకు పోవడం అలవాటు...అయితే ఆరోజు చీకాకుగ వెళ్ళా ఆవిషయం ఎత్తలేదు అంతకుముందు రోజు రాత్రి ఫలానా సినిమాకి వెళ్ళాలని అనుకున్నారు. తప్పకుండా సినిమా టైముకి ఆఫీసు నుండి వస్తాడనే నమ్మకంతో అతని రాకకై ఎదురు చూడసాగింది. సాయంత్రం ఆరున్నరవరకూ చూసింది చీకాకు పడింది అత్తగారు వచ్చాక సినిమాలూ, షికార్లూ బాగా తగ్గి పోయాయ్. వెళ్ళవద్దని ఆమె అనడం తానెప్పుడూ వినలేదు "ఎందుకురా అనవసరంగా డబ్బు తగలేస్తారు !" అని కొడుకుతో ఒకటి రెండుసార్లు అనడం మాత్రం వింది. అంటే అర్థం సినిమాలు మానడవద్దనేగా !

కనుచీకటి పడుతూండగా అత్తగార్కి పిల్లలికి భోజనం పెట్టింది. చీకటిపడితే అత్తగారు ఏ పనీ చేయలేరు. తడుముకొంటారు. రాత్రయితే ఆమె సహాయం ఏమీ వుండదు. మనవళ్ళతో భోజనం చేసి వాళ్ళని పక్కలో పడుకోబెట్టుకొని కథలూ, కబుర్లూ చెప్పుకొంటుంది ఆమె.

రాత్రి ఎనిమిది గంటలకి రఘు యిల్లు చేరాడు. 'భోజనం అయిందామ్మా ?'



స్తూనే మామూలుగా తల్లిని పలకరించాడు.
తల్లి జవాబు చెప్పక పోవడంతో నిద్ర పట్టిందనుకొన్నాడు. పిల్లలు ఆమెను కావలించుకొని పడుకొన్నారు.

"అమ్మ అన్నం తిందా?" అడిగాడు అన్నం వడ్డిస్తూన్న భార్యని వంటింట్లో.

"అలా అడుగుతారేం? మీ అమ్మగారికి అన్నం పెట్టడం లేదేమోనన్న అనుమానమా? రోజూ మీతో తినమనండి!"

పెడర్థం తీసుకొని కస్సుమంది సుజాత.

బ్రిటానియా పాల బిస్కట్

పెరిగే పాపాయిలకు రుచివంతమైన తోడు!

రుచికరమైన, పుష్టికరమైన

బ్రిటానియా

మిల్క్ బికీస్

లింటాస్-BBC-MB-3-203 TL

భార్య జవాబుకి విస్తుపోయాడు రఘు

"మేం భోంచేసాముర బాబూ!" అంది తల్లి తడుముకొంటూ వంటగదిలో ప్రవేశిస్తూ.

రఘు మాట్లాడలేదు.

"పుట్టినరోజు కదా! స్వీట్ చేయమన్నావ్! ఇప్పుడా రావడం?" ఆప్యాయంగా అడిగి కొడుక్కి దగ్గరగా కూర్చొందామె.

"ఆఫీసులో అనుకోని పని తగిలింది! ఆలస్యం అయిపోయిందమ్మా!" అంటూ ప్లేటులో వున్న హల్వాని కొంత తీసి తల్లికి అందించాడు.

"నే తిన్నారా బాబూ!" అంది హల్వా ముద్దను కొడుకు కంచంలో తిరిగిపడేస్తూ.

"నే పెట్టలేదనేగా మీ అనుమానం?" గింయ్ మంది సుజాత.

కోపంగా భార్యవంక చూసాడు రఘు.

"నీవు పెట్టలేదనీ, ఆమె తినలేదనీ కాదు! నా పుట్టినరోజున అమ్మకి నాచేతో పెట్టాలని ఇచ్చాను!" అన్నాడు.

"మీరు మాటలు సర్దుకోకండి! ఈ యింట్లో నే నొక్కర్తినే పరాయిదాన్ని! మీ అమ్మగారే అన్నారుగా. ఇప్పుడైతే మిమ్మల్ని కట్టుకొని మీ యింటికి వచ్చానని. మొదటి నుంచీ మీరంతా ఒక్కటే!"

మధ్యాహ్నం ఏదో జరిగివుంటుందని గ్రహించాడు అతను. ఆ గాలివాన విసురు యింకా తగ్గలేదని అనుకొన్నాడు.

"ఎందుకలా అనుకొంటావ్? ఇప్పుడేమయిందని?" అడిగింది అత్తగారు.

"ఏమయిందా? మధ్యాహ్నం అనవలసినవన్నీ అనేసి యిప్పుడు ఏమీ ఎరగనట్టడుగుతున్నారు! మీ తల్లీ కొడుకు లిద్దర్కీ నే నుండడం యిష్టం లేదు!"

కోడలు మాటలకి విలవిల్లాడి పోయింది అత్తగారు.

"సుజాతా! ఏవిటా మాటలు? నేనేవిటన్నానని! హల్వా నీవు చేస్తే వదులు పోతుంది! నే చేస్తా, చూసి తెల్సుకో అన్నానురా బాబూ! అంతే! నామీద విరుచుకు పడింది. ఈ ఇంట్లో దాని పెత్తనం పోయినట్టూ, నా యిష్టం చెలామణి అవుతున్నట్టూ బాధ పడిపోతోంది. విన్రాని మాటల అంది. సహించి వూరుకున్నా! అత్తగారి మీద కోడలు పెత్తనం చేసే రోజుల వచ్చాయిరా బాబూ!'

అత్తగారి మాటలకి మరింత కుపితురాలైంది సుజాత.

"కోడళ్ళని రాచిరంపాన పెట్టడమే మీకలవాటు. మీ సంగతి పెళ్ళికాకముందే తెల్సు! మీ అప్పచెల్లెళ్ళు ఎలాంటి వారో మావాళ్ళు నాకు చెప్పారు. మీ అక్కయ్య పెద్దకోడలు ఏలా నచ్చిపోయిందో కూడా ...."

"సుజా! ఏం మాట్లాడుతున్నావో తెల్సా?" మందలించాడు రఘు అయినా సుజాత లెక్కపెట్టలేదు.

"అవును! నిన్నమాటే అంటున్నా! మీ ఒదినగారు యింతవరకూ కోటరికం పడి పడి ఆఖర్కి విదురు తిరిగింది అక్కడ మీ అమ్మగారి ఆటలు యిక సాగలేదు ఇక్కడికి వచ్చి పడ్డారు నా పీకలమీదికి అడ్డమైనవాళ్ళచేత మాటలు తింటూ వచ్చి పడేంతటి కర్మ నా కేంలేదు! ఇది నా యిల్లు! నా యిష్టం!"

అని కోడలు ఆగగనే అత్తగారు మొదలుపెట్టింది.

"నా యిల్లూ, నా సంసారం మీ మామగారు పోయిన మరుక్షణంలోనే పోయాయ్ కొడుకులూ కోడళ్ళూ పెట్టే చీవాట్లు తింటూ వారుపోసే గంజినీళ్ళు త్రాగి పడుండే రోజులు వచ్చాయ్!"

అత్తగారి మాటలకి మరింత రెచ్చిపోయింది సుజాత.

"చూసారా! ఆమెకు గంజినీళ్ళు పోస్తున్నాంట! తిని లేద అదే దీర్ఘసంకటం పట్టుకొంటుంది!"

"సుజా!" కోపంతో చేయెత్తాడు రఘు భయపడి వెనక్కి జరిగింది సుజాత.

"ఆఖర్కి మీ అబ్బాయిచేత కొట్టించడాన్కి కూడా సిద్ధపడ్డారన్న మాట! నేను చస్తే మీ అబ్బాయికి మరో పెళ్ళి చేయాలని చూస్తున్నారు! పదిహేను వేల తగలేసి చేసారు సంబంధం"— ఏడుపు లంకించుకొంది సుజాత.

"అందరికన్నా పెద్దదాన్ని! చావు నాకే ముందు వస్తుందమ్మా! ఆయన మహరాజులా బతికి పోయారు! ఈ కొడుకులతోనూ కోడళ్ళతోనూ సుఖాలు అనుభవించమని నన్ను వదిలి వెళ్ళిపోయారు!".

అత్తా, కోడళ్ళ నోళ్ళను మూయించలేని నిస్సహాయ స్థితిలో పడ్డాడు రఘు.

"అబ్బబ్బ! ఆపండి! కోపంలో నేను చస్తే అందరికీ బుద్ధి వస్తుంది! ఇది యిల్లు కాదు! నరకం! ఈ యింట్లో వుండేకన్నా సన్యాసుల్లో కల్సి పతి వూరూ తిరిగి ముష్టెత్తుకుంటే హాయిగా వుంటుంది! ఈ కొంపలో వుంటే ఒట్టు!"

అంటూ చివాల్న లేచి పోయాడు! ఆ రాత్రి నడివీధిలో మంచం వేసుకొని పడుకొన్నాడు. మర్నాడుదయం మామూలుగానే లేచాడు. ముభావంగా మసిలాడు. భార్య కాఫీ అందించ లేదు. కొడుకుద్వారా పంపింది.

పదిగంటలవుతూండగా "ఆఫీసుకెళుతున్నానమ్మా!" అంటూ కేకేసాడు గదిలోంచి.

"భోజనం చేసి వెళ్ళరా బాబూ వంట పోయింది!" అన్న తల్లి మాటలను వినిపించుకోలేదు. గబగబా గుమ్మం దిగాడు.

వంట గదిలోంచి గబగబా పరుగు దీసి వీధిగుమ్మంలోకి వెళ్ళింది సుజాత, భర్తను పిలవడానికి. అప్పటికే వీధి మలుపు తిరిగి పోయాడు రఘు. నిట్టూర్పు విడిచింది సుజాత.

అలా వెళ్ళిన రఘు నాలుగోరోజున కూడా తిరిగి యిల్లు చేరలేదు.

* ★ ★

"ఆయన యిక రారు నాన్నగారూ! మామీది కోపంతో ఏ అఘాయిత్యం చేసుకొన్నారో! భయంగా వుంది!" అంది సుజాత ఏడుస్తూ.

"ఆఫీసులో అడిగారా?" ప్రశ్నించింది తల్లి.

"మా యింటాయన ఆఫీసుకు వెళ్ళి కనుక్కున్నారు. ఆఫీసుకు శెలవు కూడా పెట్టలేదుట. అమలాపురంలో వున్న వాళ్ల అక్కకీ, రాజమండ్రీలో వున్న బావగారికీ ఫోన్లు చేసారు, ఎక్కడకీ వెళ్ళలేదు!"

"రఘు ఆత్మహత్య చేసుకునేంతటి అవివేకి కాదమ్మా! నీవేమీ భయపడకు! కోపంలో ఎటో వెళ్ళి వుంటాడు! తప్పకుండా తిరిగి వస్తాడు!" ధైర్యం చెప్పజూసారు రామనాథంగారు.

"మీరు ఒకసారి వెళ్ళి అప్పికనుక్కోండి" ప్రశ్నను తొందర చేసింది పార్వతమ్మ.

ఆలోచనలో పడ్డారు రామనాథంగారు

"కూతురి బతుకు యిలా కుక్క చింపిన విస్తరి అవుతుందని ఏనాడూ వూహించలేదు! బోలెడు కట్నం పోసి మంచి సంబంధం చేసారు పిల్ల సుఖపడుతుందని కొన్నారు అంతవరకూ సుఖపడింది కూడా భార్యా పిల్లలను అతను ఏనాడూ నిర్లక్ష్యం చేయలేదు నగా నట్రా చేయించాడు మరి ఏమిటీ విపరీతం? ఇలా ఎందుకు జరిగింది? ఇందుకు ఎవరు బాధ్యులు? అసలు పొరపాటు ఎక్కడ వుంది?"

"ఏమిటండీ మీనమేషాలు లెక్క పెడుతున్నారు? తొందరగ తెమలండి!" మరలా ప్రశ్నను తొందర చేసింది పార్వతమ్మ.

"అమ్మాయి వేణూ కాలేజి నుంచి రానీ! వచ్చే వేళయింది! ఇద్దరమూ వెళ్దాం! ముందు అమ్మాయికి అన్నం పెట్టు! ఎప్పుడు తిందో ఏమో! దాని సంగతి చూడు! నీ కంగారు చూసి అది మరీ బెంగపెట్టుకొంటుంది! అల్లుడికేమీ ఫరవాలేదు!" నెమ్మదిగా భార్యను మందలించారు రామనాథంగారు.

పార్వతమ్మ కూతుర్ని లేవదీసి వంటగదిలోకి తీసుకెళ్ళింది.

వెనుకటి సంగతులూ, పెళ్ళికి పూర్వం జరిగిన సంఘటనలూ జ్ఞప్తికి వచ్చాయ్ ఆయనకు

*　　*　　*

ఆనాటికి సుజాత పెళ్ళికి మూడు రోజులే వ్యవధి వుంది. ఆ రోజే సుజాతను పెళ్ళికూతుర్ని చేసారు. దగ్గర బంధువులు అందరూ వచ్చారు. ఇంటినిండా చుట్టాలు. తాను పొలానికి వెళ్ళి తిరిగి వచ్చాడు మంచి ఎండలో. ఆడవాళ్ళంతా పెద్ద గదిలో కూర్చుని కబుర్లు చెప్పుకొంటున్నారు. పిల్లలు పందిరి క్రింద ఆడుకుంటున్నారు. పెరట్లోకి వెళ్ళి చూసాడు. పెళ్ళికోసం కట్టించిన వంటపాకలో వంట బ్రాహ్మడు మిఠాయి చేస్తున్నాడు. అతనికి సహాయంగా వేణూ వున్నాడు. తిరిగి హాల్లోకి వచ్చాడు. ఆడవాళ్ళంతా హుషారుగా కబుర్లు చెప్పుకొంటున్నారు. తాను వచ్చినట్లు ఎవరూ గమనించలేదు గదికి ఆనుకొని వున్న వరండాలో వాలుకుర్చీ వేసుకొని నేను వాల్నాడు తాను.

గదిలోంచి కాంతమ్మగారి మాటలు పెద్దవిగా వినిపిస్తున్నాయ్ అంతా శ్రద్ధగానూ ఆసక్తిగానూ వింటున్నారు, కథ వింటున్నట్లుగా. ఆ కాంతమ్మ తన భార్య పినతల్లికి తోటికోడలుకి అప్ప అవుతుంది.

"ఈ విషయం నీతో చెప్పాలా మానాలా అని వచ్చిన దగ్గర నుంచీ ఆలోచిస్తున్నానమ్మా!" అంది కాంతమ్మ పార్వతమ్మతో

"ఏమిటో చెప్పండి పిన్నిగారూ!" కుతూహలంగా అడిగింది పార్వతమ్మ.

"ఈ గౌరమ్మ వుంది చూసావూ..." అని ఆగింది కాంతమ్మ.

"గౌరమ్మా? ఎవరండి?" ప్రశ్నించింది పార్వతమ్మ

"అదేనమ్మా! మీ వియ్యపురాలు! మేమంతా ఒక వూరివాళ్ళమేగా. వాళ్ళింట్లో ఆమెను గౌరమ్మా అనే పిలుస్తారు!"

"ఆం అలాగ చెప్పండి!"

వాళ్ళ అప్ప మాకాలు అంటే మా కేశ్వరమ్మ పరమ గయ్యాళి అనుకో. ఈ గౌరమ్మ కూడా అలాంటిదే!

"మీకెలా తెల్సు పిన్నిగారూ!" అమాయకంగా అడిగింది పార్వతమ్మ.

"అయ్యో పిచ్చితల్లి! మేమంత ఒక వూరువాళ్ళమే కదుటే! ఇప్పుడంటే పిల్లలకి వుద్యోగాలయి యిలా వూళ్ళమ్మట తిరుగుతున్నాంగానీ. వాళ్ళ సంగతులు మా వూరు వెళ్ళినప్పుడల్లా తెలుస్తూనే వుంటాయ్!"

"ఏమోనండి! వారి సంగతులు తెలీవ్! ఎవరూ చెప్పనూలేదు కూడా!" ఆశ్చర్యపడింది పార్వతమ్మ.

"ఎవరు చెబుతారమ్మా? వాళ్ళంటే దగ్గర వాళ్ళు తప్ప? ఈ విషయం నాకు ముందు తెల్సి వుంటే ఈ సమ్మదం పడనిచ్చే దాన్ని కాదు! అంతా అయిపోయాక తెల్సింది!"

నొచ్చుకొందామె.

ఒక్కక్షణం నిశ్శబ్దం.

"అవన్నీ యిప్పుడెందుకండీ? సంబంధం చేసుకోదల్చినప్పుడు వారిని సర్దుకొనిపోవాలి! ఇలాంటి విషయాలు అందరికుందీ యిప్పుడు అనుకోవడం మంచిది కాదు! పెద వారు! మీకు చెప్పాల్సింది నిన్ని కాదు!"

నగవివాత పెట్టినట్లు చెప్పింది జయమ్మ. జయమ్మ రామనాథంగారి చెల్లెలు కూతురు

"కావల్సిన దాని, కాబట్టి చెప్పాను. లేకపోతే నలుగురిలా నేనూ వూరుకొందును! నాకెందుకని! పొరపాటయింది తల్లి!" కినుక వహించింది కాంతమ్మ.

"జయమ్మ మాటలు పట్టించుకోకండి పిన్నిగారూ! అదిచిన్నపిల్ల!" ప్రసన్నంగా సర్దుకొందుకు ప్రయత్నం చేస్తోంది పార్వతమ్మ



దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు.17

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకా పెన్స్
& బాల్ పెన్స్
REGD. No. 143646
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి.
అశోకాపెన్ వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)

నెలకు రు. 1000 సంపాదించండి
ఎలక్ట్రిక్ గైడు రు. 10, ఫొటోగ్రఫీ రు. 6, ట్రాన్సిస్టర్ రేడియో గైడు రు. 10, వివాహపు జీవితము 100 బొమ్మలతో సహా రు. 7, మెడికల్ సెక్సు గైడు 88 బొమ్మలతో సహా రు. 10, 300 కుటీర పరిశ్రమ గైడు రు. 15, డ్రాయింగ్ మరియు పెయింటింగు రు. 8, 350 ఎంబ్రాయిడరీ డిజైన్సు రు. 8, పోస్టేజి రు 1—50 ప్రతి ఒక్కటి.
ILFA BOOK DEPOT
Aligarh-25.

దేవి పిల్స్
REGD
వాడండి ముఖ్యంగా ఆలస్యమైన.
క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన,
లేక ఆగిపోయినబహిష్టకు
స్త్రీల ఆరోగ్యమునకు ఎట్టి హాని కలిగించదు
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21

అప్పు లభించును
రు. 20,000 లు అంతకు మించి, సరళమైన వడ్డీ మరియు సులభ వాయిదాలపై భవనములు, భూములు, షాపులు, పారిశ్రామిక యూనిట్సు, మిల్లులు, థియేటర్సు, ప్రయివేటు లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఓనర్‌షిప్ ఫ్లాటుల హామీలపై లభించును. వ్రాయండి లేదా నేరుగా సంప్రదించండి.
SUPREME CORPORATION (Bankers)
F. 15, 'EVEREST' 7th Floor, Near Famous Cine Laboratory,
Tardeo Road, BOMBAY-400034, Phone : 385126.

మీ అబ్బాయి చదువు - శుభవార్త
ఈక్రింది ప్రభుత్వ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్షల ప్రత్యేక కోచింగ్ క్లాసులలో వెంటనే చేర్చండి.
1 కోరుకొండ సైనికస్కూలు: ది 2-7-80కి 10, 11 సం ల మధ్య.
2. డెహ్రాడూన్ : మిలిటరీ కాలేజి : ది 1-1-80 కి 11, 12 సం ల మధ్య
3 హైదరాబాద్. ఋషివాలి.
పబ్లిక్‌స్కూళ్ళు (బాలికలు కూడా) ది. 1-10-79 కి 11 12 సం॥ల మధ్య
ఇంగ్లీష్ తెలుగుమీడియంలు: నర్సరీనుండి మెట్రిక్ వరకు.
శ్రీ విద్యా విహార్
లలితానందనగర్, రింగ్‌రోడ్, గుంటూరు 6. ఫోన్ : 22084.
SATITA

పొరపాటు ఎక్కడుంది?

కాంతమ్మ మాట్లాడలేదు.

"అయినా పిన్నిగారూ! మీరు ఏనాటి కబుర్లో చెబుతున్నారు! చిన్నప్పుడు మా సుజాత వింత పెంకితనం చేసేదని! ఇప్పుడు దీనంత అమాయకురాలెక్కడా వుండదు!"

నిర్లక్ష్యంగా కొట్టిపారేసింది పార్వతమ్మ.

కాంతమ్మ మరలా చెప్పడం మొదలు పెట్టింది.

"ఇప్పటికీ వాళ్ళంతేనమ్మా వెర్రిదానా! నాగేశ్వరమ్మ అచ్చం సినిమాలో సూర్యకాంతమే అనుకో! దాని పోరు పడలేకనే కదా దాని పెద్ద కోడలు నూతిలో పడి చచ్చింది. దాని కొడుక్కి మళ్ళీ పెళ్ళవడానికి పదేళ్ళు పట్టిందనుకో! ఎవరిస్తారు పిల్లని? ఇక నీ వియ్యపురాలు పత్తి ఓర్వలేని మనిషనుకో! కొడుకూ కోడలూ నవ్వుతూ మాట్లాడుకొంటే కంట్లో నిప్పులు పోసుకోబోతే ఒట్టు! పెడర్థాలు తీస్తుంది అన్నింటికీ! దాని పెద్ద కోడలు మా వూరి కరణంగారమ్మాయే కదూ! అది చెబుతూ వుంటుంది! నిలబడితే తప్పట కూర్చుంటే తప్పట!"

కాంతమ్మగారి మాటలు తాను వినలేక పోయాడు.

"పార్వతీ!" భార్యను పిల్చాడు కోపంగా.

"పిల్చారా నాన్నగారూ!" అంటూ వచ్చింది రెండో అమ్మాయి.

"నిన్ను కాదమ్మా అమ్మను పిలు!" విసుక్కున్నాడు.

"ఏందుకూ? ఏమిటో దాంతో చెప్పండి!" గదిలోంచే కేకవేసింది పార్వతమ్మ.

"ఓసారిలారా!" గట్టిగా పిల్చారు.

"అబ్బబ్బ! ఏమిటండీ అర్జంటు!" డిస్టర్బెన్సుకి చీకాకు పడుతూ ఈవలకు వచ్చింది పార్వతమ్మ

"కబుర్లు చెప్పుకొంటున్నారు పనులేవీ లేవా?"

భార్యమీద విరుచుకు పడ్డాడు తాను.

"ఇప్పుడే భోజనాలయాయ్!" నెమ్మదిగా చెప్పింది

"పెరట్లో బ్రాహ్మడు విస్తాకు చేస్తున్నాడు. వాడి దగ్గర మీ కాంతం పిన్నిని కూర్చోమను! జాగ్రత్తగా వేస్తు లేకుండా చేస్తాడు!" ఆమెను అక్కడ

పంపించి పంపేయాలని అతని పథకం.

"ఆమెకు అసలే ఉబ్బసం! నూనె విసరు దగ్గర కూర్చుంటే ఇహ వడగక్కర్లేదు! డాక్టరు దగ్గరికి మీరే పరుగెత్తాలి! అయినా మన వేణూ వున్నాడక్కడ."

తను మాట్లాడలేక పోయాడు. అయినా వూరుకోలేదు, "సుజాత అక్కడనేవుందా?"

"వుంది! ఫేను వుంది కదా అని అంతా అక్కడ కూర్చున్నాం! మేం కాళీగా కూర్చుంటే మీ కళ్ళు కుట్టుకుంటాయ్. పురోగంట పోతే ఎలాగూ వంట గదిలోకి పోక తప్పదు!" విసుక్కొందామె.

"అయితే సుజాతను యిలా పిలు!" అన్నాడు.

"అదెలా వస్తుందండీ! కాంతం పిన్ని గారి జడకి మల్లెలు కుడుతోంది!"

ఇక తనకు మనసులోని మాటను బయట పెట్టక తప్పలేదు.

"సుజాత దగ్గర దాని అత్తవారి గురించి అలా చెడ్డగా మాట్లాడ్డం మంచిది కాదు అత్తవారిమీద దానికి చెడు అభిప్రాయం ఏర్పడుతుంది. అది చాలా ప్రమాదకరం! ఈ విషయం మీ కాంతం పిన్నికి తెలియక పోయినా నీకైనా తెలియాలి (బుద్ధి లేకపోయినా అని అనాలనుకొన్నాడు కానీ అనలేక పోయాడు) ఆమె హరికథలా చెబుతూంటే మీరు ఆహా ఓహో అంటున్నారు. ఆ సంగతులు కట్టిపెట్టమని చెప్పు! లేదా ఆమెను ఏదో మిషమీద బయటకు పంపు! నీకు చేతగకపోతే నేవచ్చి చెబుతా!"

విస్పష్టంగా చెప్పాల్సింది చెప్పాడు తాను.

"బావుందండీ మీమాట! అత్తారింట్లో మసలాల్సింది అదేకదా! వాళ్ళెలాంటి వాళ్ళో తెల్సుకోకపోతే ఎలా?" భయపడుతూనే అంది పార్వతి.

భార్య అమాయకత్వానికీ జ్ఞానహీనతకు ఆశ్చర్యపోయాడు. ఆమెకు అర్థం అయేలా మరలా చెప్పాలనుకొన్నాడు

"సుజాత అత్తారు ఎలాంటి వాళ్ళో మనకు తెలీదు. వాళ్ళ గురించి ఈమె చెప్పింది ఎంత వరకూ నిజమో అసలే తెలీదు. ఇలాంటి విషయాలు సుజాత వినడం అనుకోవడం మంచిది కాదు. చాలా పొరపాటు గూడా. అత్తవారిమీద ఆమెకు చెడు అభిప్రాయం ఏర్పడుతుంది. ఒకసారి ఏర్పడ్డ అభిప్రాయాన్ని మార్చుకోవడం చాలా కష్టం! అది ఎన్నో అనర్థాలకి దారి తీస్తుంది. అందువల్ల నష్టపోయేది మనమే! మీ పిన్నిని బయటకు పంపలేకపోతే సుజాతనైనా బయటకు పంపు. ఆమె నా విషయాలు చెప్పడం ఆపుచేయమను!"

మారు మాటాడకుండా వెళ్ళింది పార్వతి సుజాతను బయటకు పంపేసింది.

ఆ సంఘటన తనకు యిప్పటికీ జ్ఞాపకం వుంది. దాని ప్రభావంవల్ల ఇంతటి విపరీత పరిణామం ఏర్పడుతుందని తాను నాడు వూహించుకోలేక పోయాడు. ఇప్పుడు ఏం చేయాలన్న ఆలోచనలో పడ్డాడు.

* * *

బాగా సాయంత్రం అయింది పట్నం

వయో పరిమితి లేదు !

PASS PRIVATELY

కాలేజి హాజరు అవసరము లేదు !

తపాలా ద్వారా సమర్థవంతమైన ట్యూషన్ !!! * **అతి తక్కువ రుసుము !!!!**

మంచి ఫలితము !

★ ఎమ్. బి. ఏ., ఎమ్. బి. ఎమ్., బి. ఎమ్. ఐ. బి. ఎమ్., బి.యల్., ఎల్.ఎల్.బి., బి.ఇడి., మరియు లా డిప్లమో
(ఏ పట్టభద్రుడైనను అర్హుడు)

★ మైసూర్ బి.ఏ., బి.కామ్. మరియు ఎమ్.ఏ.
(గత పాఠశాల లేక కళాశాల చదువు అవసరములేదు.)

★ ఉత్కళ ఎమ్.ఏ., ఉస్మానియా బి.ఏ.,
(ఒక దఫా గాని రెండు దఫాలుగా హాజరు కావచ్చు)
పి.యు.సి. లేక ఇంటర్ ఉత్తీర్ణులు అర్హులు.

★ ఇంటర్/కామర్స్ / పి.యు.సి.,
టెలిఫోన్ ఆపరేటర్, టెలిగ్రాఫ్, వయర్‌లెస్, ఐ. యస్. యమ్.
(ఎస్.ఎస్.ఎల్.సి., ఎస్.ఎస్.సి., హెచ్.ఎస్.సి.,ఉత్తీర్ణులు అర్హులు)

★ ఎస్.వి., బి.ఏ., బి కామ్., మరియు ఎం.ఏ. (రెండుదఫాలుగా)

★ కామ్. యూనివర్శిటీ - ఇంటర్, డి.కామ్., బి.కామ్., బి.కామ్. (ఆనర్సు) మరియు ఎమ్.కామ్.,
(ఎస్.ఎస్.ఎల్.సి., కేరళ కంపార్టుమెంటల్ ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్,ఎస్.ఎస్.సి., హెచ్.ఎస్.సి., పి.యు.సి. ఇంటర్, ప్రీ-డిగ్రి పాసైన/ఫెయిలైన ఇంజనీరింగ్ డిప్లమో అర్హులు.)

★ కర్నాటక పి.యు.సి. మరియు ఆంధ్రా మెట్రిక్
(గత పాఠశాల చదువు అవసరములేదు)

★ హోమియోపతి ★ అకౌంటన్సి ★ ఇ.ఎస్.యల్.సి.

★ ప్రీ-మెట్రిక్, ★ సర్వీసు కమీషన్ (అక్టోబరు 1979)

★ సమర్థవంతమైన కరెస్పాండెన్స్ కోర్సులు ★ ప్రపంచంలో ప్రఖ్యాతి వహించిన సమర్థవంతమైన సంస్థ ★ యల్ ఎ ఇ. యల్ ఎ. ఎమ్. కామ్. యూనివర్శిటీలచే గుర్తింపబడి. అనుబంధించబడినది ★ గ్యారంటీ సర్టిఫికేటు ఇవ్వబడును

పూర్తి వివరములకు రు. 2/- మనియార్డరు పంపించండి :

SRI MURUGAN TUTORIALS [Estd 21-3-1952 Govt Regd No 3072]

H. O. RISHIVANDIYAM - 606 205, TAMILNADU.

BRANCHES : Madras, Salem, Malaysia, Ceylon, S. Africa, Muritius, Indonesia & S. Andamans.

ంది కాలేజీనుండి తిరిగి వస్తూన్న వేణుతో అల్లుడు కూడా రావడం అందరికీ ఆశ్చర్యం వేసింది. అయినా ఆనంద సాగరంలో మునిగిపోయింది.

"మీరిద్దరూ వెలా కలుసుకున్నారా?" ఆశ్చర్యపోతూ అడిగారు రామనాధంగారు.

"బావగారు బస్‌కోసం జంక్షన్‌లో వున్నారు. బస్ రావడానికి చాలా టైముందని యిద్దరమూ సైకిల్ మీద వచ్చేసాం!" చెప్పాడు వేణు..

లోనికి వస్తూన్న అల్లుడికి ఎదురు వెళ్తూ అడిగింది పార్వతమ్మ.

"ఏవిటి బాబూ! ఇలా హడలి గొట్టేశావ్? ఎక్కడికి వెళ్ళావ్?"

జరిగిన విషయమంతా చెప్పాడు అల్లుడు.

"ఆరోజు వుదయం ఆఫీసుకు వెళ్తూంటే దారిలో మెసెంజరు ఎదురుపడి టెలిగ్రాం యిచ్చాడు. రాయ్‌పూర్‌లో రైల్వేలో మా స్నేహితుడు పనిచేస్తున్నాడు. వాడూ నేనూ కల్సి చదువుకొన్నాం. వాడి నాన్నగారు వాళ్ళబ్బాయితో బాటు నాకూ కాలేజీ చదవు చెప్పించారు. వాళ్ళబ్బాయి స్కూటర్ ఏక్సిడెంట్‌లో బాగా గాయపడ్డాడని టెలిగ్రాం యిచ్చారు. నాకేమీ తోచలేదు!"

"అయితేమాత్రం యింట్లో చెప్పకుండా వెళ్తావుటయ్యా? మేమెంతా కంగారు పడుతున్నాం!"

నిలదీసింది అత్తగారు.

"నేచెప్పేదివినండత్తగారూ! నాకేమీ తోచలేదు! స్వంత తమ్ముడికే ఏక్సిడెంటు అయినంత కంగారు పడ్డాను. వెంటనే ట్రైనువుంది. అక్కడే మా ఆఫీసు గుమాస్తా రాఘవరావ్ కలిశాడు, రామారావు మా ప్రక్క వీధిలోనే వుంటున్నాడు. ఆఫీసుకి మూడు రోజులు శలవు కావాలని లెటరు రాసి అతనికిచ్చి, యిలా అర్జంటుగా రాయ్‌పూర్ వెళ్తున్నట్లు మా యింట్లో కూడా చెప్పమని చెప్పా. అయితే వాడొక మతిమరుపు మనిషి. వాడూ ఆరోజు నుంచీ నాలుగురోజులు శలవు పెట్టి బెజవాడ వెళ్ళాడు. నా విషయం మర్చి పోయాట్ట. నా లీవ్ లెటరు ఆఫీసుకు పంపనూలేదు, నా విషయం మా యింట్లో చెప్పనూలేదు. వాడూ ఈరోజే బెజవాడ నుంచి తిరిగి వచ్చాడు." "ఏరా యిలా చేసావ్?" అంటే

పొరపాటు ఎక్కడుంది?

"వెరీ సారీ బ్రదర్! మర్చిపోయా!" అన్నాడు. జరిగిందంతా విని వాడూ చాలా విచారించాడు.

"అంతా అనుకోని విధంగా జరిగి అందర్నీ ఆందోళన పరిచింది! పాపం, మా అమ్మ మంచం దిగలేదు! మీ అమ్మాయి అంటే యిక్కడకు వచ్చేసింది. అదెక్కడకు పోగలదు? మూగ వేదన అనుభవించింది. నే వచ్చేసరికి మా అన్నయ్యా, అక్కా కూడా వచ్చి వున్నారు. నాకోసం నూతులూ, గోతులూ గాలించాలనుకొంటున్నార్ట! పోలీసుకు రిపోర్టు చేయాలనుకొంటున్నాడు అన్నయ్య."

అంతా విని పకాల్మనవ్వాడు వేణు.

మందహాసం చేసారు రామనాధంగారు.

కళ్లలో నవ్వింది సుజాత.

నిజమైన వార్తలకి

న్యాయమైన

వ్యాఖ్యలకి

ఆంధ్రపత్రిక

చదవండి!

"బాగుంది నాయనా! మేమంతా హడలి చచ్చాం!" నవ్వుతూ అంది పార్వతమ్మ.

బావగారికి కుర్చీ వేసాడు వేణు.

కుర్చీలో కూర్చుని భార్య వైపు చూసాడు రఘు. చిరుకోపం అభినయించింది సుజాత.

"మావయ్యగారూ ఓ విషయం మీతో చెప్పాలని చిన్నాళ్ళబట్టీ అనుకొంటున్నా" అని ఆగాడు రఘు.

అంతా ఆతృతగా అతనివైపు చూసారు చెప్పమన్నట్లు. భర్త ఏమంటారో అని ఆసక్తిగా చూస్తోంది సుజాత.

"నే చెప్పేది మీకు అప్రియంగానే వుండొచ్చు! అయినా సందర్భం వచ్చింది కాబట్టి చెప్పక తప్పదు."

"చెప్పు బాబూ! పొరపాట్లు వుంటే సవరించైనా సర్దుకోవాల్సిందే!"

"మీ అమ్మాయికి ఓర్పు తక్కువ! అనుమానం ఎక్కువ! దానికి తోడు అహంభావం కూడా వుంది!"

తనవైపు సుజాత కోపంగా చూసినా లక్ష్యపెట్టలేదు.

"ఈ విషయం ఇదివరకెన్నోసార్లు చెప్పాలనుకొన్నా! సందర్భం కుదిరింది కాదు!"

"అమ్మాయికి అనుభవం తక్కువ! పొరబాట్లు వుంటాయ్ బాబూ!" సర్దడానికి ప్రయత్నించింది పార్వతమ్మ.

"అసలు పొరపాటు మనదే!" స్వగతం పలుకుతున్నారు రామనాధంగారు. ఆ తర్వాత ఆప్యాయంగా అమ్మాయివైపు చూస్తూ అన్నారు.

"చూడమ్మా సుజాతా! నాపెళ్ళి బతుకు పాడైపోయిందని యింత వరకూ ఎంత నరకయాతన అనుభవించానో ఆ భగవంతునికే తెల్సు! తమ పిల్లల జీవితాలు సుఖమయంగా వుండాలని ప్రతి తల్లిదండ్రులూ కోరుకొంటారు. వారు ఆనందమయ జీవితం అనుభవిస్తూంటే చూసి ఆనందించాలని అనుకొంటారు. తమ జీవితం వారి చేతుల్లో కడతేరాలని భగవంతుని ప్రార్థిస్తూ వుంటారు! అది అత్యాశ కాజాలదమ్మా! అది సహజం! ప్రకృతి నైజం! సంసార మన్నాక ఎన్నో ఒడుదుడుకులు వస్తూ వుంటాయ్ శాంతము లేక సౌఖ్యము లేదు తల్లీ! నిర్మలమైన మనస్సుతో వున్నవారికి ఏ అపార్థాలూ తోచవ్! ఏ అపశ్రుతులూ వినిపించవ్! మనిషి యొక్క వ్యక్తిత్వం చేతల్లో కంటే మాటల్లోనే బయట పడుతుందమ్మా!"

సుజాత కళ్ళు అశ్రుపూరితాలయాయ్.

"సంసారాన్ని స్వర్గతుల్యంగా మలచుకోవడమైనా, నరకప్రాయంగా మార్చుకోవడమైనా అంతా ఆడదాని చేతుల్లోనే వుందమ్మా!"

"నన్ను క్షమించండి నాన్నగారూ!" అంటూ తండ్రి పాదాలపై వాలింది సుజాత.